# గాజుల రామారం లో ఇద్దరు పిల్లలను చంపి తాము ఆత్మహత్య చేసుకున్న దంపతులు





**మృతులు మంచిర్యాల కు చెందిన వెంకటేష్ (40) వర్షిణి (33) గా గుర్తింపు**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 01 :** ఆన్ లైన్ బెట్టింగ్ లు ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి తన ఇద్దరు చిన్నారులకు భార్యకు తన ఇంట్లోనే విషం ఇచ్చి చంపి అనంతరం తాను ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య కు ముందు మంచిర్యాలలో ఉన్న తన తండ్రి ఫోన్ లో మాట్లాడి ఆత్మహత్యకు పాల్పడుతున్నామని చెప్పడంతో తండ్రి వెంటనే జీడిమెట్ల పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకనే లోపే జరగాల్సిన దారుణం జరిగి పోయింది. కుత్బుల్లాపూర్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి గాజులరామారం లోని బాలాజీ లే అవుట్ సహస్ర అపార్ట్ మెంట్ లో గత మూడు సంవత్సరాల నుండి కిరాయి కి ఉంటున్న మంచిర్యాల కు చెందిన వెంకటేష్ (40) వర్షిణి (38) కుటుంబం వీరికి ఇద్దరు పిల్లలు రిషి కాంత్ (11) నారాయణ స్కూల్ లో 6వ తరగతి చదువుతున్నాడు.. విహాంత్ (3) చిన్నవాడు. వెంకటేష్ నగరం లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత కొద్దీ నెలలు గా ఆన్ లైన్ లోన్స్ తో ఇబ్బంది పడుతున్న వెంకటేష్ ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్నాడు. దీంతో జీవితం పై విరక్తి చెందిన అతను తన భార్య వర్షిణి ఇద్దరు చిన్నారులకు విషం ఇచ్చి తన ఇంట్లోనే గదిలో చంపి తాను ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. అయితే చనిపోయే ముందు తండ్రి తో ఫోన్ లో మాట్లాడిన వెంకటేష్ తాము చనిపోతున్నట్లు చెప్పి ఈ దారుణనానికి ఒడి గట్టారు. వెంటనే మృతుని తండ్రి వాచ్ మాన్ కి ఉదయం 3.00 మూడు గంటల సమయంలో ఫోన్ చేసి వెంకటేష్ వారిని నిద్ర లేమని చెప్పాడు అప్పుడు వారు లేవ లేదని తిరిగి ఉదయం 5.30 వచ్చి వాచ్ మెన్ తలుపు కొట్టగా లేవడం లేదని అనంతరం ప్రక్కన వారికి తెలుపగా ఇంట్లో వారంతా విగత జీవులై ఉన్నారని జీడిమెట్ల పోలీసులకు సమాచారం ఇచ్చామని వాచ్ మాన్ తెలిపారు. ఉదయం అప్పార్మెంట్ వాసులు సమాచారం ఇవ్వగా వచ్చి చూసే సరికి ఇద్దరు పిల్లలు ఒక రూమ్ లో భార్య వర్షిణి మంచం పై విగత జీవులు గా ఉన్నారని భర్త వెంకటేష్ ఉరి వేసుకొని మృతి చెందారని జీడిమెట్ల పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ గడ్డం మల్లేష్ తెలిపారు.

**తల్లిదండ్రుల ఇబ్బందులకు చిన్నారులు సైతం బలి**

ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి వెంకటేష్ తన చావుతోపాటు భార్య కడుపులో పుట్టిన ఇద్దరు పిల్లలను మృత్యు ఒడిలోకి తీసుకెళ్లారు. జీవితంలో తాము పడుతున్న ఇబ్బందులు పిల్లలకు కూడా ఎందుకు అనుకున్నారో లేక వారు ఒంటరి వారు అయిపోతారని బాధపడ్డారో తెలియదు గాని ముక్కు పచ్చలారని ఆ చిన్నారులకు జీవితమంటే ఏంటో తెలియని ఆ పసి కూన లకు విషమిచ్చి చంపడం తర్వాత భార్యా భర్తలిద్దరూ మరణించడం అపార్ట్మెంట్ వాసులనే కాక ఘటన స్థలానికి వచ్చిన పోలీసులను మీడియా ప్రతినిధులను ఈ దుర్ఘటన కలచివేసింది. గదిలో విగత జీవులై పడి ఉన్న వారిని చూసి ప్రతి ఒక్కరూ కొంతసేపు ఆలోచన చేసే విధంగా వారి ఆత్మహత్య ఘటన బాధను కలిగించింది. కుటుంబ ఆత్మహత్య ఘటన స్థలానికి చేరుకున్న జీడిమెట్ల పోలీసులు సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించారు. బాలానగర్ డివిజన్ ఏసిపి హనుమంతరావు ఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాలు ఆరా తీయాలని సిబ్బందికి సూచించారు. ఆన్ లైన్ బెట్టింగ్ ఆర్థిక ఇబ్బందులే కారణమై ఉంటాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం గాంధీ మార్చ్రారికి తరలించామని జీడిమెట్ల పోలీసులు తెలిపారు.

# ఆస్ట్రో ఫార్మా బస్సు ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 01:** రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న ఓ పాదాచారుడిని ఆస్ట్రో ఫార్మా కంపెనీ బస్సు ఢీ కొట్టడంతో గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడనే మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్ గ్రామం నుంచి సుచిత్ర కు వెళ్లే ప్రధాన రహదారిలో హార్ట్ అండ్ స్పైస్ హెూటల్ ఎదురుగా సుమారు రాత్రి తొమ్మిది గంటల సమయంలో ప్రమాదం సంభవించింది. ఆ సమయంలో ఆస్ట్రో ఫార్మా కంపెనీకి చెందిన బస్సు (టీఎస్ 07 యూజీ 7446) కంపెనీ సిబ్బందిని తీసుకొని మియాపూర్ నుంచి శామీర్ పేట్ వెళ్తూ కుత్బుల్లాపూర్ ప్రధాన రహదారిలో నడుచుకుంటూ వెళ్తున్న ఓ పాదాచారుడిని వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో పాదాచారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ అతి వేగంగా అజాగ్రత్తగా బస్సు నడపడం వల్ల ప్రమాదం సంబంధించిన తెలుస్తుంది. సమాచారం అందుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# నక్కల వాగు వరద ఉధృతిని సందర్శించిన కలెక్టర్ శ్రీ జేండగే హనుమంత్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 01:** అడ్డ గూడూరు మండలంలోని నక్కల వాగు వరద ఉధృతిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ శ్రీ జేండగే హనుమంత్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నందున ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను ఎవరు కూడా దాటకుండా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వాగుల వద్ద నిరంతరం గస్తీ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు ఎంపీడీవో శంకరయ్య ఎంపిఓ ప్రేమలత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరెస్ట్ పరిశ్రమ యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలి




**ఎవరెస్ట్ పరిశ్రమ కాలుష్యాన్ని అరికట్టాలి**

**కెవిపి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతి మేల మానిక్**

**పాదయాత్ర చేస్తున్న సాయికుమార్ ను అభినందించిన సామాజిక ప్రజా సంఘాలు**

**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి సెప్టెంబర్ 01:** కాలుష్యాన్ని వెదజల్లి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఎవరెస్టు పరిశ్రమ యాజమాన్యం ను కఠినంగా శిక్షించాలని కెవిపి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతి మేల మానిక్ డిమాండ్ చేశారు ఎవరెస్టు పరిశ్రమ విడుదల చేస్తున్న కాలుష్యాన్ని అరికట్టాలని కోనా పూర్ కు చెందిన యువకుడు సాయి కుమార్ కోనా పూర్ నుండి హైదరాబాద్ కాలుష్య మండలి వరకు పాదయాత్ర చేస్తూ ఐఐటీ కంది వద్ద పాదయాత్రలో పాల్గొని సాయికుమార్ ను సామాజిక ప్రజా సంఘాల నాయకులు అభినందించారు ఈ సందర్భంగా అతి మేల మాణిక్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ఎవరెస్టు పరిశ్రమ కాలుష్యం జలాలతో కోనా పూర్ ఆరూర్ గోపులారం బుదేరా తదితర గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని వ్యవసాయ భూములు పూర్తిగా కలుషిత మౌతున్నాయని అన్నారు. భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి వాయు కాలుష్యం తో ప్రజలు తీవ్రంగా అనారోగ్యం పాలవుతున్నారని చెరువులు కుంటలు వాగులు పూర్తిగా కాలుష్య మౌతున్నాయని అన్నారు పశువులు నీళ్లు తాగితే చనిపోయే పరిస్థితి ఉన్నదని అన్నారు ఇంత పెద్ద ఎత్తున కాలుష్యాన్ని వెదజల్లుతున్నా కాలుష్య నియంత్రణ మండలి పిసిబి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు గా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఎవరెస్ట్ పరిశ్రమ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ బి జిల్లా అధ్యక్షులు కర్ణం రవి సామాజిక ప్రజాసంఘాల నాయకులు పోతురాజు పవన్ అనిల్ బుద్ధగైని బస్వరాజు బెలూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# అడ్డ గూడూరు మండలంలో పలు గ్రామాలకు రాకపోకలు బంద్

**అడ్డ గూడూరు ఎస్సై డి నాగరాజు**



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 01:** భారీ వర్షాల కారణంగా యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని చిర్ర గూడూరు గోడౌన్ దగ్గరలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాహన దారులు ప్రయాణించి ప్రమాదాల బారిన పడకుండా ప్రస్తుతం రోడ్ మూసి వేయడం జరిగిందని అడ్డ గూడూరు ఎస్సై డి నాగరాజు తెలిపారు ముందస్తు జాగ్రత్త చర్యగా ఆ గ్రామాల మధ్య రాకపోకలను నిలిపివేశామని అన్నారు . రహదారికి అడ్డుగా జెసిబి ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు అత్యవసరం అయితే తప్ప బయటకు రాకూడదన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి భారీగా ప్రవహిస్తున్న నీటి వద్దకు విద్యుత్తు స్తంభాలకు దూరంగా ఉండాలని అన్నారు.

# బిగ్ టీవీ రిపోర్టర్ ఫయాజ్ రిమాండ్..

**అతని అనుచరులను అదుపులోకి తీసుకున్న కొత్తూరు పోలీసులు**

**ఫిర్యాదులు అందడంతో గతంలో చానళ్ల నుంచి తొలగించినట్లు వెల్లడి**

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 01 :** బిగ్ టీవీ రిపోర్టర్ ఫయాజ్ మునావర్ అతని అనుచరులను కొత్తూరు పోలీసులు ఆదివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మండలంలోని ఇన్ముల నర్వా గ్రామానికి చెందిన ఫయాజ్ మునావర్ గతంలో తొలి వెలుగు, 4టీవీ రాజ్ టీవీ రిపోర్టర్ గా గతంలో పని చేశాడని కొత్తూరు సిఐ నరసింహారావు మీడియాతో తెలిపారు. జెపి దర్గా కాంట్రాక్టర్ సబ్ కాంట్రాక్టర్ వ్యాపారస్తులు కంపెనీ యాజమాన్యం స్కూళ్ల దగ్గరికి వెళ్లి రిపోర్టర్ ని అని బెదిరించి వసూళ్లకు పాల్పడేవాడని ఈ విషయమై పలుమార్లు సంబంధిత చానల్లో హెడ్ ఆఫీస్ కు ఫిర్యాదులు వెళ్లాయని పేర్కొన్నారు. దీంతో అతన్ని రిపోర్టర్ విధుల నుంచి తొలగించారు. ఆ తర్వాత బిగ్ టీవీ యూట్యూబ్ ఛానల్ ను పని చేసుకున్నాడు. ఇముల నర్వ గ్రామానికి చెందిన మీర్జా షౌకత్ సదాక్ అలియాస్ మహమ్మద్ సాదిక్,ఎండి హర్షద్,ఎండి సయ్యద్ జమీల్ అన్సారి అఖిల్ అన్సారి మరి కొంతమంది తో వర్గాన్ని ఏర్పాటు చేసుకొని దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని అయితే ఆగస్టు 30వ తేదీన జేపి దర్గాలో సబ్ కాంట్రాక్టర్లు అయిన హబీబ్ సయ్యద్ రఫీక్ నవాజ్ సయ్యద్ మహమూద్ సయ్యద్ అజ్మత్ దగ్గర ప్రతినెల రూ.10,000 -వేలు రూ.20,000 వేలు వసూలు చేసేవాడని ఏక మొత్తంలో 5.లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో సబ్ కాంట్రాక్టర్లు ఒప్పుకోలేదు. దీంతో ఆగస్టు 30న వారిని కట్టెలు చెక్కలు చాకు బజ్జీలు వేసే జాలితో విచక్షణారహితంగా కొట్టి గాయ పరిచారని తెలిపారు. ఈ విషయంపై రఫీక్ ఫిర్యాదు చేయగా సిఐ నరసింహారావు ఎస్సై జి శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు వివరించారు. ఆగస్టు 31న ఫయాజ్ సజ్జత్ మీర్జా షౌకత్ సదాక్ అలియాస్ మహమ్మద్ సాదిక్ ఎండి హర్షద్ జమీల్ అన్సారి తిమ్మాపూర్ బస్ స్టేషన్ వద్ద కనిపించారని దీంతో వారిని అరెస్టు చేసి ఆదివారం నాడు రిమాండ్ కు తరలించినట్టు పేర్కొన్నారు



# భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు**



**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి సెప్టెంబరు 01:** గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. భారీ వర్షాలకు వాగులు వంకలు చెరువులు నిండి పలు గ్రామాలకు చెరువుల నుండి వాగుల ద్వారా భారీగా నీరు వచ్చే ప్రమాదం ఉన్నందున చెరువులు కల్వర్టు (బ్రిడ్జి)ల వద్ద అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంత ప్రజలు పురాతనమైన భవనాల్లో నివసించే వారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు . విద్యుత్తు స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ ల పట్ల రైతులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. గ్రామాలలో వర్షాల వల్ల ఎక్కడైనా ఏమైనా అనుకొని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంటే వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేసి స్థానిక పోలీస్ రెవెన్యూ విద్యుత్తు అధికారులకు మండల పాలన అధికారులకు కార్యదర్శులకు గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలియజేయాలని ప్రజలను కోరారు

